

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట బెరైటీస్ గనులు

ఉద్యాన ఫలాలు.. ఖనిజ నిక్షేపాలు

- ప్రఖ్యాతి గాంచిన బెరైటీస్ గనులు, ఉద్యాన పంటలు
- ఆనాటి కడవూరు నేడు రైల్వేకోడూరు
- బెరైటీస్ గనులతో పారిశ్రామికాభివృద్ధి
- దేశవ్యాప్తంగా ఉద్యాన పంటలకు డిమాండ్


ఉద్యాన పంట అరటిని ఎగుమతి చేస్తున్న దృశ్యం

ఓబులవారిపల్లె : బ్రిటీష్ హయాంలో ఆనాటి కడవూరు కాలక్రమేణా కోడూరుగా మారగా రైల్వేపరంగా మొట్టమొదట చెన్నై నుంచి రెడ్డిపల్లె వరకు బ్రిటీష్ వారు రైలు మార్గాన్ని ఏర్పాటు చేశారు. కోడూరు రైల్వేకోడూరుగా మారింది. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలంలో వై.కోటలో మట్లి రాజులు కోటను నిర్మించి ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెరైటీస్ గనులు ఓబులవారిపల్లె మండలం మంగంపేటలో ఉన్నాయి. ప్రభుత్వం ఏపీఎండీసీ ద్వారా గనులలో మైనింగ్ చేసి బెరైటీస్ ఖనిజం వెలికి తీసి విదేశాలకు ఎగుమతి చేస్తుంది. పెట్రోల్ వెలికి తీత, రంగులు, కెమికల్స్‌లో బెరైటీస్ ఖనిజం పౌడర్‌ను వినియోగిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా బెరైటీస్ ఖనిజానికి గిరాకీ ఉంది.

నియోజకవర్గ స్వరూపం..


రైల్వేకోడూరు నియోజకవర్గానికి దక్షిణాన శేషాచలం అడవులు, తిరుమల కొండలు ఉన్నాయి. తూర్పున తిరుపతి జిల్లా సరిహద్దులు, దట్టమైన అడువులు ఉన్నాయి. ఉత్తరాన రాపూరు కొండలు, నెల్లూరు జిల్లా సరిహద్దులు, వెంకటగిరి సరిహద్దులు ఉన్నాయి. పడమర దిక్కున రాజంపేట నియోజవర్గం సరిహద్దులు ఉన్నాయి.

రాయకీయ పోరు..

రైల్వేకోడూరు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎస్సీ రిజర్వేషన్‌గా ఉంది. 1962వ సంవత్సంలో ఎన్. పెంచలయ్య ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం 1972లో శ్రీరాములు గుంటి ఇండియన్ కాంగ్రెస్ అభ్యర్థిగా, 1978లో ఎన్.వెంకటసుబ్బయ్య జనతా పార్టీ తరపున గెలుపొందారు.

1983లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుండి రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీకి కంచుకోటగా మారింది. రైల్వేకోడూరుకు చెందిన కట్టా నారాయణనాయుడు కీలకంగా నియోజవర్గాన్ని 1983లో సెట్టిపల్లె శ్రీరాములు , 1985, 1989లో టి.పెంచలయ్య, 1994లో వడ్డి చెన్నయ్య, 1999లో సామినేని సరస్వతమ్మలు తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు తెలుగు దేశం పార్టీ రైల్వేకోడూరులో అధికారంలో ఉంది. అనంతరం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెపార్టీ పగ్గాలు చేపట్టాక 2004 సంవత్సరంలో రైల్వేకోడూరు నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుంటి ప్రసాద్ గెలుపొందారు. 2009 సంవత్సరం నుండి 2024 వరకు వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులు గెలుపొందుతూ హ్యాట్రిక్ సాధించారు.

ప్రకృతి రమణీయంగా గుండాల కోన శైవక్షేత్రం



నియోజవర్గం ప్రత్యేకతలు..

- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెరైటీస్ గనులు ఉన్నాయి. తద్వారా పరిశ్రమలు ఏర్పడటమే కాకుండా వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి లభిస్తోంది. ఏపీఎండీసీ ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది.
- ఉద్యాన పంటలకు పేరుగాంచిన రైల్వేకోడూరు నియోజకవర్గంలో పండిన మామిడి, బొప్పాయి, తమలపాకు తోటలకు దేశ వ్యాప్తంగా డిమాండ్ ఉంది.
- ప్రతి ఏడాది ఇక్కడి నుంచి మామిడి, అరటి, బొప్పాయి కాయలు ఇతర ప్రాంతాలతో పాటు విదేశాలకు కూడా ఎగుమతులు జరుగుతుంటాయి.
- వైఎస్సార్ ఉద్యాన కళాశాల ద్వారా శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేసి కొత్త రకం వంగడాలను సృష్టిస్తుంటారు. పాలిటెక్నిక్ కళాశాలలు, ఆదర్శ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఉన్నాయి.
- ఓబులవారిపల్లె మండలంలోని వై.కోట గుండాలకోన రెండవ తలకోనగా ప్రసిద్ది గాంచింది. వై.కోట గ్రామం నుండి శేషాచలం అడవుల్లో 30 కిలోమీటర్ల దూరంలో గుండాల కోన ఉంది. అక్కడ నీలకంఠేశ్వరుడు అగస్త్య మహాముని చేత ప్రతిష్టించబడినట్లు చరిత్ర చెబుతోంది. శివరాత్రి రోజు ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు.

రైల్వేకోడూరు నియోజకవర్గంలో జూన్ 2019 నుండి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(కోట్లల్లో)
జగనన్న అమ్మఒడి	31337	122.17
జగనన్న వసతిదీవెన	14602	17.30
జగనన్న విద్యాదీవెన	16377	43.85
వైఎస్సార్ రైతు భరోసా	30538	146.45
వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణం	4032	1.22
డాక్టర్ వైఎస్సార్ ఫ్రీ క్రాప్ ఇన్సూరెన్స్	643	1.93
ఇన్‌పుట్ సబ్సిడీ ఫార్మర్స్	490	0.33
వైఎస్సార్ సున్నావడ్డీ(ఎస్‌హెచ్‌జీఎస్)	44756	23.07
వైఎస్సార్ పింఛన్ కానుక	39667	370.2
వైఎస్సార్ చేయూత	12508	58.39
వైఎస్సార్ ఆసరా	31077	86.20
వైఎస్సార్ బీమా	588	8.82
కాపునేస్తం	2850	9.28
వైఎస్సార్ నేతన్న నేస్తం	389	3.36
జగనన్న చేదోడు	1187	2.56
వైఎస్సార్ వాహన మిత్ర	1564	3.90
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	6121	4.25
స్పెషల్ కోవిడ్ అసిస్టెంట్స్	62855	6.28
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4749	12.78
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	10756	45.33
వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీతోఫా	58	0.48
హౌసింగ్	4025	45.09
జగనన్న తోడు (వడ్డీ)	4725	0.24
నాన్‌డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలు		
జగనన్న తోడు రుణాలు	7729	14.3906251
జగనన్న గోరు ముద్ద	15892	15.74
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	5252	9.83
జగనన్న విద్యా కానుక	15720	11.16
ఇంటి పట్టాలు	7234	81.62
ట్యాబ్‌లు	2211	12.89
పీడీయస్ రైస్	69680	152.20

KODURU
कोडुरु
నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య

మొత్తం ఓటర్లు 234610

పురుషులు 118932 | మహిళలు 115661 | ఇతరులు 17

నియోజవర్గ సమాచారం

సచివాలయాలు	75
రైతు భరోసా కేంద్రాలు	76
వైఎస్సార్ హెల్త్ క్లినిక్	59
డిజిటల్ లైబ్రరీలు	22
పీఎంజీఎస్‌వై	11





క్లుప్తంగా

వైభవంగా సీతారాముల కల్యాణం

నందలూరు (రాజంపేట) : మండలంలోని నల్ల తిమ్మయ్యగారిపల్లి గ్రామంలో శ్రీ రామనవమి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల దేవస్థానంలో జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి ధర్మపత్ని ఉషారాణి ఆధ్వర్యంలో సీతారాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ఉదయం పురోహితులు నాగరాజు స్వామి, సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను సుందరంగా ప్రత్యేక పూలతో అలంకరించి కల్యాణ వేదికపై ఆసీనులు చేశారు. కల్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. అనంతరం భక్తులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కల్యాణ వేడుకలో నరసారెడ్డి, వెంకటరామరాజు, శ్రీనివాసులురెడ్డి, యానాదిరెడ్డి, నారాయణ, అబ్బయ్య, కృష్ణయ్య, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

'ఎన్‌డీఏ కూటమికి ఓటేస్తే రైతులకు ఇబ్బందులే'

సిద్దవటం : ఎన్‌డీఏ కూటమికి ఓటేస్తే వ్యవసాయ మోటార్లకు కరెంటు మీటర్లు బిగిస్తారని దీంతో రైతులందరూ ఇబ్బంది పడాల్సి ఉంటుందని సిద్దవటం మండల వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు సింగం క్రిష్టారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 500 అడుగుల నుంచి సుమారు 800 అడుగుల వరకు నీటి మట్టాలు పడిపోయాయని చెప్పారు. అందువల్ల రైతులు వ్యవసాయానికి అధిక హార్స్ పవర్ ఉన్న మోటార్లను వాడుతున్నారన్నారు. మోటార్లకు మీటర్లు బిగిస్తే అధిక కరెంటు బిల్లులు వస్తాయన్నారు. 2002లో చంద్రబాబునాయుడు హయాంలో రైతులు వ్యవసాయ కరెంటు బిల్లులు కట్టలేక రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో మోటార్లు, స్టార్టర్లను సంబంధిత విద్యుత్ అధికారులు తీసుకెళ్లేవారన్నారు. రైతులు గమనించి వచ్చే ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీకి ఓటేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు.

పకడ్బందీగా పాలిసెట్ పరీక్ష


విద్యార్థుల హాల్‌టికెట్స్‌ను పరీక్షిస్తున్న సిబ్బంది

రాజంపేట : రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్సిటీ (ఏయూ)లో శనివారం ఏపీ పాలిసెట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించారు. 248 మంది విద్యార్థులకు గాను 231 మంది పరీక్షలకు హాజరయ్యారు. 17 మంది గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని ఏఐటీఎస్ ప్రిన్సిపాల్ డా.నారాయణ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు ఏయూ నిర్వాహకులను శాఖపరంగా అభినందించారు. పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతం చేసిన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ ఎం.మారుతీప్రసాద్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ టీఎన్ రంగనాథన్‌లను అభినందించారు.

నిర్భయంగా ఓటు వేయండి


ప్రజలతో మాట్లాడుతున్న ఎన్నికల సంఘం పరిశీలకులు

చిట్వేలి : ప్రజలు నిర్భయంగా శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకులు ఓంప్రకాష్ బంకర్, దిల్ నవాజ్ అహ్మద్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని సి.కందులవారిపల్లి, మిట్టపల్లి హరిజనవాడలో పర్యటించి ఓటర్లతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామన్నారు. భయాందోళన వీడి ఓటుహక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ మోహన్ రావు, కోడూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి లీలారాణి, తహసీల్దార్ ఙ్ఞానేశ్వరి, సీఐ, ఎస్ఐ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా హోమ పూజలు


నవగ్రహ చండీ హోమం పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

సిద్దవటం : మండలంలోని బంగారుపేటలో వెలసిన గంగాభవాని అమ్మవారి బ్రహ్మోత్సవాల వైభవంగా కొనసాగుతున్నాయి. సందర్భంగా శనివారం అమ్మవారికి వేద పండితులు నవగ్రహ చండీ హోమం పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మాడా పెద్దసుబ్బరాయుడు, రామక్రిష్ణయ్యల ఆధ్వర్యంలో అమ్మవారికి గణపతి హోమం, రుద్రస్వాహాకార హోమం, లక్ష్మీ సహస్రనామ హోమం-వాస్తు, సర్వతోభద్ర మండల హోమం, దుర్గా సరస్వతీ సూక్త హోమం తదితర పూజా కార్యక్రమాలను జరిపించారు. మధ్యాహ్నం అన్నదాన మహోత్సవం, సాయంత్రం అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆదివారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించనున్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా మేనిఫెస్టో


ఇంటింటి ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాజంపేట టౌన్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను మరింత పెంచేలా ఉందని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, ఏబీ శివారెడ్డిలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని సాతపల్లెలలో శనివారం ఆ గ్రామానికి చెందిన దండు గోపి, సత్యాల రామకృష్ణల ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు మరింత మేలు చేకూరేలా ఉందని, తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగుల నిండుతాయని తెలిపారు. జగన్ అమలు చేయగల వాటినే మేనిఫెస్టోలో పెట్టారన్నారు. చంద్రబాబునాయుడు ఏ మాత్రం అమలు కాని హామీలు ఇస్తున్నాడని, ప్రజలు వాటిని నమ్మవద్దని కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎంపీగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు, సాతపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గల్ఫ్ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి


ఆకేపాటిని సన్మానిస్తున్న గల్ఫ్ ప్రవాసాంధ్రులు

రాజంపేట : గల్ఫ్ వాసుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. శనివారం ఆయనను ఎస్టేట్‌లో కువైట్ ప్రవాసాంధ్రులు కలిసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆకేపాటికి పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ ఉభయ జిల్లాల నుంచి లక్షలాది మంది తమ జీవన భృతి కోసం ఏడారి దేశాలకు వెళ్లారన్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఏపీఎన్‌ఆర్‌టీఎస్‌ని బలోపేతంగా పనిచేసేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. గల్ఫ్ దేశాలలోని వారి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి, ఏపీఎన్‌ఆర్‌టీఎస్ ద్వారా చర్యలు తీసుకున్నారన్నారు. కరోనా సమయంలో ప్రవాసాంధ్రులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో ఏపీఎన్‌ఆర్‌టీఎస్ కృషి ఎంతైనా ఉందన్నారు. గల్ఫ్ కన్వీనరు ఇలియాస్, కో-కన్వీనరు గోవిందు నాగరాజు, కువైట్ కో-కన్వీనరు, కాపునేత మర్రి కళ్యాణ్ మాట్లడుతూ ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలను గెలుపు తథ్యమన్నారు. వారి గెలుపు కోసం గల్ఫ్‌లోని ప్రవాసాంధ్రులు తప్పకుండా కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో గల్ఫ్ ప్రవాసాంధ్రులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నేత నాయని గిరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగు

- ధర్మ యుద్ధం చేస్తున్న వైఎస్ జగన్‌కు అండగా నిలవండి
- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీపీ బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డిలు


వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

పుల్లంపేట : వైఎస్సార్‌సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం పుల్లంపేట మండల పరిధిలోని దళవాయిపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, బోదనపు సిద్దుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ది పనులను వివరిస్తూ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ జగన్ నెరవేర్చారన్నారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో కొరముట్ల శ్రీనివాసులను, ఎంపీ మిథున్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. ప్రచారంలో ముద్దా రామసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామనాథం, మౌలాలిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, బికె మణి, ఎం.శ్రీను, శ్రీనివాసన్‌రెడ్డి, పార్థసారథి, ఆలం చెంగయ్య, రాంబాబు, సంజీవరెడ్డి, రామసుబ్బారెడ్డి, సిద్దారెడ్డి, రాజారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజంపేటపై బాబుది కపట ప్రేమ


మాట్లాడుతున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు (రాజంపేట) : ఈ నెల 25వ తేదీన ప్రజాగళం పేరుతో నియోజకవర్గ కేంద్రానికి వచ్చి రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని ప్రతిపక్షనేత చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని నందలూరు ఎంపీపీ మేడా విజయబాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వారు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని తొంగి కూడా చూడలేదని.. నేడు అధికారం కోసం అడ్డదారులు అడ్డగోలు వాగ్దానాలు ఇస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు రాజంపేటకు చేసిందేమీ లేదని, ఇప్పుడు వచ్చి రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తాననడం కపట ప్రేమ అని ఎద్దేవా చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. జెడ్పీటీసీ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ అనుదీప్, అన్నం నాగేంద్ర, పల్లె మాధవి, గొబ్బిళ్ల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డిలు అన్నారు. శనివారం సింగారెడ్డిపల్లి పంచాయతీలోని సింగారెడ్డిపల్లి, కంబాలకుంట, బీసీ కాలనీలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం వైఎస్సార్ సీపీ నాయకుడు గుండ్లూరు శివ ఆధ్వర్యంలో నాయకులకు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని, ప్రతిపక్షాల బూటకపు హామీలను విశ్వసించవద్దని తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ సీఎం చేసుకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు లక్ష్మీనరసింహారెడ్డి, గుండ్లూరు మల్లికార్జున, ప్రతాప్ రెడ్డి, యానాది నాయుడు, రాజు, శ్రీనివాసులురెడ్డి, కె.జయరామయ్య, పుచ్చకాయల శివకుమార్, ఈశ్వరయ్యలతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్‌ఆర్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన నాగం సూర్యకుమార్‌రెడ్డి

సిద్దవటం : మండలంలోని సంటిగారిపల్లెకు చెందిన నాగం సూర్యకుమార్‌రెడ్డి శనివారం వైఎస్‌ఆర్ సీపీ నాయకుల సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, చంద్రహాస్‌రెడ్డిలు నాగం సూర్యకుమార్‌రెడ్డికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేటలో టీడీపీ ప్రచారం


ఎన్నికల ప్రచారంలో జానకిరామ్

సిద్దవటం : మండలంలోని పెద్దపల్లె గ్రామ పంచాయతీలోని భాకరాపేట గ్రామంలో శనివారం టీడీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం అన్న కుమారుడు సుగవాసి జానకిరామ్ ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశానికి ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులనాయుడు, నాగమునిడ్డి, జగదీష్‌కుమార్ రెడ్డి, మాసా శ్రీనివాసులు, పుత్తా రామచంద్రయ్య, రాజానాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి


సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న దృశ్యం

చిట్వేలి : సంక్షేమ సారథి, పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజలు ఆశీర్వదించాలని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కెవిఆర్‌ఆర్ పురంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి వలన జరిగిన లబ్దిని ప్రజలకు వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో చొప్పా రమణారెడ్డి, ఆకేపాటి శంకర్ రడ్డి, సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ త్రివిక్రమ్ రాజు, పెంచలయ్య, నారాయణ, రెడ్డిపాక పెంచలయ్య, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, మంద వేమయ్య, గృహసారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ముదిరాజ్‌లు


ముదిరాజ్‌లకు పార్టీ కండువా కప్పుతున్న కొరముట్ల, కొండూరు అజయ్‌రెడ్డిలు

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలో నడింసిద్దవరం గ్రామం నుంచి 55 ముదిరాజ్ కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బీల్ నరసింహారెడ్డి స్వగృహంలో వారికి వైఎస్సార్‌సీపీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారన్నారు. ముఖ్యంగా యువత వైఎస్సార్‌సీపీకే మద్దతు పలుకుతున్నారని చెప్పారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. నడిమి సిద్దవరం గ్రామానికి చెందిన మారారెడ్డి మల్లికార్జున, శివకుమార్‌ల ఆధ్వర్యంలో పార్టీ కండువా ధరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వైఎస్సార్‌సీపీ విజయం కోసం సైనికుడిలా పని చేయాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని ముఖ్యమంత్రి చేసుకుందామని తెలియజేశారు. ముఖ్యంగా యువత ఎన్నికలలో చురుగ్గా పాల్గొని మీమీ పరిసర ప్రాంతాలలోని ఓటర్లకు సంక్షేమ పథకాలు గురించి వివరించి ఓట్లు వేయించాల్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయించేలా కృషి చేయాలన్నారు.

గుర్రంకొండ వాసుల.. దశాబ్దాల కల సాకరమైన వేళ



గుర్రంకొండ వాసుల దశాబ్దాల కల నెరవేర్చిన ఆర్టీసీ బస్టాండు

గుర్రంకొండ: ఎన్నోదశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న గుర్రంకొండ మండల ప్రజల కల సాకారమైంది. ఆర్టీసీబస్టాండు నిర్మాణం, శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయ పునః నిర్మాణపనులతో గుర్రంకొండ వాసులు కల ఈ ప్రభుత్వంలో సాకారమైంది. మారుమూల గ్రామాలకు సైతం రూ.కోట్లతో తారురోడ్లు వేసి అభివృద్ధి చేశారు. నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల దశ మారిపోయింది. రూ.12.కోట్లతో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించి ప్రభుత్వపాలను ప్రజలకు మరింత దగ్గర చేసింది ఈ ప్రభుత్వం.

ఆర్టీసీ బస్టాండుతో తీరిన గుర్రంకొండ వాసుల కల :
సుమారు 15 వేలు జనాభా కలిగి 340 జాతీయ రహదారిపై ఉన్న గుర్రంకొండ పట్టణానికి దశాబ్దాలుగా ఆర్టీసీ బస్టాండు లేదు. ఎంపీ, ఎమ్మెల్యేల చొరవతో రూ.45 లక్షలు ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. నాలుగునెలల కాలంలోనే బస్టాండు నిర్మాణపనులు పూర్తి అయ్యాయి. రెండునెలల క్రితం బస్టాండును ప్రారంభించారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా తీరని సమస్య ఈ ప్రభుత్వంలో పరిష్కారమైంది.

రూ.2.21 కోట్లతో శ్రీరెడ్డెమ్మకొండ ఆలయ పునఃనిర్మాణం :
పురాతనమైన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయ పునః నిర్మాణానికి రూ.1.85 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. సంతానప్రాప్తి కలిగించే తల్లిగా ప్రసిద్ధి పొందిన అమ్మవారి ఆలయానికి తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు. అమ్మవారి కోనేరు అభివృద్ధికి రూ.25 లక్షలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.40 లక్షలు మొత్తం రూ.2.21 కోట్లు ప్రభుత్వం మంజురు చేసింది. గత పాలకులు ఈ ఆలయాన్ని పట్టించుకున్న దాఖలాలులేవు.

మారుమూల గ్రామాలకు రూ.7.45 కోట్లతో తారురోడ్లు :
ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యాలకు నోచుకోని మారుమూల గ్రామాలకు ఈ ప్రభుత్వంలో ఏకంగా తారు రోడ్డు సౌకర్యం ఈ ప్రభుత్వంలో కల్పించారు. మండలంలోని దద్దాలవారిపల్లె నుంచి శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయం వరకు రూ.1.25 కోట్లు, సంగసముద్రం నుంచి కుచ్చలవారిపల్లె వరకు రూ.1.30 కోట్లు, ఎల్లుట్ల పంచాయతీ గేరెడ్డిగారిపల్లె నుంచి చింతమాకుల పల్లె వరకు రూ.2 కోట్లు, కేశాపురం ఆంజినేయస్వామి దేవాలయం నుంచి టి.పసలవాండ్లపల్లె కస్పా వరకు రూ.2.90 కోట్లు మొత్తం 7.45 కోట్లతో తారు రోడ్డు నిర్మాణపనులు చేపట్టారు. అన్ని గ్రామాల్లో నిర్మాణపనులు చాలా వరకు పూర్తి అయ్యాయి.

నాడు–నేడు పనులతో పాఠశాలలకు మహర్దశ
మండలంలోని మొత్తం 66 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. గత పాలనలలో ఒక్క పాఠశాల కూడా అభివృద్ధికి నోచుకోలేదు. వైఎస్‌ఆర్‌సీపీ వచ్చిన తరువాత కార్పొరేట్ స్థాయిలో ప్రతి ప్రభుత్వ పాఠశాల రూ.6.36 కోట్ల మేరకు నిధులు మంజూరై అభివృద్ధి చెందింది. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయి.

సచివాలయలతో ప్రజల వద్దకే పరిపాలన :
ఈ ప్రభుత్వంలో నూతనంగా రూపుదిద్దుకున్న గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామీణప్రాంతాల ప్రజల వద్దకే ప్రభుత్వ పరిపాలన వచ్చింది. మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 46 వేల మంది జనాభా ఉన్నారు. మండలం మొత్తం మీద 14 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.6.076 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే అన్ని చోట్ల నూతన భవనాల్లోనే సచివాలయ సేవల్ని ప్రజలకు అందిస్తున్నారు. సచివాలయల ద్వారా ప్రజలకు సుమారుగా 242 రకాల ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు.


నాడు–నేడుతో అభివృద్ధి చెందిన ప్రభుత్వ పాఠశాల

రూ.3.12 కోట్లతో ఆర్బీకేల ఏర్పాటు :
మండలంలో రూ.3.12 కోట్లతో 13 ఆర్బీకే కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మండలం మొత్తం మీద 7,658 మంది రైతులకుగా ఐదేళ్లలో రూ.52.35 కోట్ల మేరకు రైతుభరోసా ద్వారా లబ్ధి చేకూరింది. ఆర్బీకేల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, మందులు అందిస్తున్నారు. వీటితో పాటు రూ.5 కోట్ల మేరకు సబ్సిడీ యంత్రాలు, పంటనష్టపరిహారం కింద రైతులకు లబ్ధి చేకూరింది. వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి సమాచారమైనా గ్రామంలోని ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తున్నారు.

రూ.2.40 కోట్లతో గడప గడపకు నిధులతో అభివృద్ధి : మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుంచి రూ.2.40 కోట్ల మేరకు అభివృద్ధి నిధులు మంజూరయ్యాయి. ఈనిధులతో గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల, పైపులైన్ల నిర్మాణాలు, కొత్తబోరుబావు తవ్వకాలు, మైనర్ ఇరిగేషన్ పనులు జరిగాయి. తద్వారా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాలయాలు సమకూరాయి.

వివిధ పథకాల ద్వారా రూ.386.25 కోట్లు లబ్ధి :
మండలంలోని డ్వాక్రా మహిళలకు, వివిధ వర్గాల ప్రజలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రూ.286.25 కోట్ల మేరకు లబ్ధి చేకూరింది. డ్వాక్రా మహిళలకు ఆసరా, సున్నా వడ్డీ పథకాల కింద రూ.172 కోట్ల మేరకు లబ్ధి చేకూరింది. అమ్మఒడి, చేయూత, నేతన్నహస్తం, డ్రైవర్లు, టైలర్లు ఇతరత్రా వర్గాలకు రూ.110 కోట్ల మేరకు లబ్ధి చేకూరింది. పింఛన్ల రూపంలో మండలంలోని 51,426 మందికి గత ఐదేళ్లలో రూ.104.25 కోట్లమేర లబ్ధి చేకూరింది. వీటితోపాటు మండలంలో అర్హులైన 3,852 మందికి వైఎస్సార్ ఇళ్ల మంజూరు అయ్యాయి.

మండలంలోని గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధి పనులు, ఖర్చు వివరాలు

పనులపేరు	ఖర్చు
ఆర్టీసీబస్టాండు	రూ.45 లక్షలు
తారురోడ్లు	రూ.7.45 కోట్లు
నాడు–నేడు పనులు	రూ.6.36 కోట్లు
సచివాలయాలు	రూ.6.076 కోట్లు
ఆర్బీకేలు	రూ.3.12 కోట్లు
విలేజ్‌క్లీనిక్‌లు	రూ.2.29 కోట్లు
శ్రీరెడ్డెమ్మకొండ ఆలయానికి	రూ.2.21 కోట్లు
గడప, గడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు	రూ.2.40 కోట్లు
పింఛన్లు	రూ.104.25 కోట్లు
7658 మంది రైతలకు	రూ.52.35 కోట్లు
డ్వాక్రా మహిళలకు లబ్ధి	రూ.172 కోట్లు
వివిధ పథకాల ద్వారా లబ్ధి	రూ. 110 కోట్లు



కొత్తపల్లెలో నూతనంగా నిర్మించిన విలేజ్ క్లీనిక్ భవనం


గుర్రంకొండలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం


గ్రామాల్లో నిర్మించిన తారురోడ్లు


నడిమికండ్రిగలో నూతనంగా నిర్మించిన ఆర్బీకే భవనం


శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం


ఆలయంలోని కోనేరు

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన


హెలిఫ్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 30వ తేదీన కలికిరి పర్యటనకు రానున్న నేపధ్యంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. కలికిరి సమీపం కలకడ రోడ్డులో హెలిఫ్యాడ్ ఏర్పాటుకు, నాలుగు రోడ్ల కూడలి నందు సీఎం బహిరంగ సమావేశం నిమిత్తం స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీడీ మద్దిలేటి

రామాపురం : మండల పరిధి నల్లగుట్టపల్లెలో జరుగుతున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను శనివారం ఉపాధి హామీ పీడీ మద్దిలేటి పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వారి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వారిని క్రమం తప్పకుండా హాజరు పొందుపరచాలని తెలియజేశారు. ఆయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

కలకడ : మండలంలోని కోన గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఆరమూర సుబ్రమణ్యం వైఎస్సార్ సీపీలో చేరారు. శనివారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోన గ్రామంలోని సుబ్రమణ్యం ఇంటివద్ద పార్టీ కండువ కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ లవిజయం కోసం కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి,హరినాథరెడ్డి, సురేంద్రరెడ్డి, శివారెడ్డి, అన్నయ్య, శశిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.


మేనిఫెస్టివల్

చేయగలిగినవే చెప్పిన జగన్



కలికిరి : అలవికాని హామీలు కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆధారంగా చేయగలిన హామీలనే సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారు. చంద్రబాబు మాదిరి ఆర్థిక పరిస్థితికి తిలోదకాలు వదిలి అమలుకు వీలుకాని హామీలను జగన్ చెప్పలేదు. జగన్ ఇచ్చిన హామీలలో మహిళలకు పెద్దపీట వేశారు. మరోసారి మహిళలకు సముచిత స్థానం కల్పించడం శుభపరిణామం. చంద్రబాబు మోసాలు ప్రజలకు తెలిసిందే. జగన్ చెపితే చేస్తాడని మా నమ్మకం.
– ఎం.నీరజ, గుండ్లూరు, కలికిరి మండలం.

బీసీల్లో కొత్త కార్పొరేషన్లు..



బీసీల్లో ఉప కులాల అభివృద్ధికి 56 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. గతంలో దివంగత నేత వైఎస్సార్ పాల ఏకరిలను బీసీ చేర్చి ఆదుకున్నారు. ఆయన బాటలో ఆయన తనయుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బీసీ ఉప ప్రణాళిక అమలు, శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాజకీయంగాను బీసీలకు సముచిత స్థానం కల్పించారు. అదే చంద్రబాబు బీసీల అభివృద్ధి కోసం చేసింది శూన్యం.
– సిరినాయుడు, పాల ఏకరి సంఘం నాయకుడు, జిల్లేళ్లమంద, కేవీపల్లె మండలం.

జగనన్న సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామరక్ష


కుమ్మరపల్లె ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

రామాపురం : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామరక్షగా తోడుండి మళ్లీ ముఖ్యమంత్రిని చేయడంలో ఎంతగానో దోహదం పడుతున్నాయని లక్కిరెడ్డిపల్లె మాజీ శాసనసభ్యులు మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కుమ్మరపల్లె గ్రామంలో పర్యటించారు. మాట్లాడుతూ 2014లో చంద్రబాబు ఎన్నో అబద్దాలు చెప్పి హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని ఆయన ప్రజలను కోరారు. మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జెట్పీడీసీ వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బసిరెడ్డి, గడికోట హరిష్‌కుమార్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్ భూషన్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభా గం జనరల్‌సెక్రటరీ వెంకటసుబ్బారెడ్డి, డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ మురళీరెడ్డి, రాంబసిరెడ్డి, గడికోట రా మసుబ్బారెడ్డి, ప్రశాంత్ కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, నాగేంద్ర, అమర్‌నాథరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, డి. ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

పథకాల కొనసాగింపు హర్షనీయం


ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి : మ్యానిఫెస్టో అంటే పవిత్ర గ్రంథమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో నిరూపించారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టో 2024ను విడుదల చేయడంపై రాయచోటిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టో గతంలో ఎన్నికలప్పుడు రంగురుంగల హామీలతో ముందుకు వచ్చేవారన్నారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లుగా భావింతి గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత ఇచ్చి 99 శాతం అమలు చేసిన ఏకైక నాయకుడిగా చరిత్రలో నిలిచారన్నారు. 2014లో ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక హామీ అయినా చంద్రబాబునాయుడు అమలు చేశారా అని నిలదీశారు. రుణమాఫీ, డ్వాక్రా రుణాలు పేరుతోను చంద్రబాబు మోసం చేశారన్నారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారని, సింగపూర్‌ను మించి రాష్ట్రాని అభివృద్ధి చేస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో చేయగలిగిందే చెప్పి చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కూడా జగనన్న అత్యధిక మెజార్టీతో గెలుపొంది రెండోమారు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సంక్షేమ రారాజును సీఎం పీఠం ఎక్కిద్దాం


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లి : పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం పీఠంపై కూర్చోబెడదామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం సంబేపల్లె, రౌతుకుంట, పీఎన్ కాలనీ గ్రామాలలో ఆయన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధనరెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల నాయకులు నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు పట్టణం అభివృద్ధికి దోహదం చేసిందన్నారు. మీ కృషితో నియోకవర్గంలో రానున్న రోజుల్లో కృష్ణాజలాల పారుదలతో వ్యవసాయం పండుగలా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పాడిపరిశ్రమల అభివృద్ధికి జగన్ ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహంతో పాడి రైతు కుటుంబాలకు మెండుగా ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఈ రోజు ఎంపీ అభ్యర్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా రాయచోటిలో నామినేషన్‌లు వేస్తున్నారంటే అది శ్రీకాంత్‌రెడ్డి కృషే అన్నారు. కార్యక్రమంలో వీపీ ప్రతాప్ రెడ్డి, ఏపీ ట్రికా చైర్మన్ సురేంద్ర, సర్పంచ్‌లు రామచంద్ర, డీసీఎస్ మండల కన్వీనర్ వి.రమణారెడ్డి, హసీనా, ఎంపీటీసీ భద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు వేణురెడ్డి, ఇరగంరెడ్డి, నూర్‌బాషా, హరీష్, మనోహర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోమారు జగనన్నను సీఎం చేసుకుందాం


కొత్తపేట రామాపురం వీధులలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత

రాయచోటి అర్బన్ : అందరం వైఎస్‌ఆర్‌సీపీని బలపరచడం ద్వారా మరోమారు జగనన్నను రాష్ట్రముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే సతీమణి గడికోట శివలలిత ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె పట్టణంలోని కొత్తపేట, రామాపురం ప్రాంతాల్లో కౌన్సిలర్లు, వైఎస్ ఆర్‌సీపీ నేతలతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరాలంటే ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని తిరిగి గెలిపించుకుని జగనన్నను మరోమారు సీఎంగా చేసుకుందామన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు రవిరాజు, శంకరరెడ్డి, ఆనందరెడ్డి, కొలిమి హారూన్, కొలిమి చాన్‌బాషా, జాఫర్ అలీఖాన్, చిల్లీస్ ఉమర్, సాదక్ అలీ, కొలిమి హర్షద్, నవాజ్‌క్రిష్, మోక్షిత్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్ అహమ్మద్, జానం రవీంద్ర, రాధ, గూటం రాము, డీలర్ అశోక్, పింఛా భాస్కర్, నాగాంజలి, దేవావిక్కీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు.. అభివృద్ధికి మలుపు


ప్రచారం నిర్వహిస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి

వాల్మీకిపురం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధికి మలుపు అవుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కూరపర్తిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మీ ఇంటి వద్దకే వస్తాయన్నారు. ఆయన ఇచ్చిన ధైర్యంతోనే మీ వద్దకు వచ్చి మీరు పొందిన లబ్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నామన్నారు. చంద్రబాబు చెప్పే మాటలు మోసపూరితమైనవన్నారు. నాయకులు శివారెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, సీవీ రమణ, బీవీ రమణ, ప్రభాకర్, రెడ్డెప్ప, తిమ్మారెడ్డి, మహబూబ్‌బాషా, రవి, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలలో ప్రతి రోజు స్టాక్‌ను చూసుకోవాలి

గాలివీడు : ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సూపర్‌వైజర్లు నిల్వ గల మద్యం స్టాక్‌ను ప్రతి రోజూ తనిఖీ చేస్తూ ఉంటే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉంటుందని జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్రనాయక్ తెలిపారు. శనివారం మండలంలోని వివిధ ప్రభుత్వ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్‌ల ద్వారా నిల్వ గల స్టాక్‌ను సిబ్బంది సహాయంతో పరిశీలించారు. ముందు రోజు అమ్మగా వచ్చిన నగదును సకాలంలో సంబంధిత బ్యాంక్‌లో జమ చేస్తున్నారా లేదా అని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో డిప్యూటీ తహశీల్దార్ జయసింహా, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి, పోలీస్‌సబ్ ఇన్‌స్పెక్టర్ గాయత్రి, జీఎస్టీఓ అధికారి హేమంత్‌కుమార్, టీం సభ్యులు సుధాకర్, విజయ్, రెడ్డినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం


ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్

కేవీపల్లె : ముస్లిం మైనారిటీలకు వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం కల్పించారని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీరెడ్డిగారిపల్లె, కేవీపల్లె, గుర్రెడ్డిగారిపల్లె, మిన్నంరెడ్డి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లింలకు దివంగతనేత వైఎస్సార్ నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అదే బాటలో ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రామకొండారెడ్డి, జయరామచంద్రయ్య, వెంకటసిద్దులు, సైపుల్లాఖాన్, యర్రమరెడ్డి, లాల్‌ఖాన్, ఫైరోజ్, ఖాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు రాకుండా చూడండి

కలకడ : మండలంలోని అన్ని గ్రామాలలో మంచినీరు–ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ శ్రీదేవి అధికారులను కోరారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ స్కీం బోర్లలో నీరు తగ్గడంతో గ్రామాల వారి సమీక్ష జరిపి నీటి సమస్యలేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వేసవి కాలంలో వాంతులు, విరేచనాలు వంటి వ్యాప్తి చెందడంతో అనేక మందికి వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. ప్రతి పీహెచ్‌సిలో, ఆరోగ్య ఉపకేంద్రాలు, సచివాలయం ఏఎన్‌ఎం వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు.కార్యక్రమంలో సింగల్‌విండో అధ్యక్షుడు వెంకట్రమణారెడ్డి, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమానికి మరోసారి పట్టం కట్టండి


ప్రచారంలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి,సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : సంక్షేమ రారాజు జగనన్నకు మరోసారి ఓట్లు వేసి పట్టం కట్టాలని, నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు చిగురించాలంటే వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి రాయచోటి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట వైఎస్సార్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి తెలిపారు. శనివారం లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిధిలో రెండవరోజు స్థానిక కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ చెంద్రాయుడు, ఎంపీటీసీలు దస్తగిరి, రమణమ్మ, ఉప సర్పంచ్ రాజారెడ్డిలతో కలిసి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. జడ్పీటీసీ మోహన్ రెడ్డి, మా జీ మార్కెట్ యార్డు చైర్మన్ కాలాడి ప్ర భాకర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్‌లుఎంర్రంరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సు బ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, గంగమ్మ ఆలయ చైర్మన్ రెడ్డయ్య, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకటనారాయణ రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, కేశవయ్య, జనార్దన్ రె డ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, మాజీ ఎంపీటీసీలు రాజేంద్రనాథ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి,అంబాబత్తిన రమేష్, మాజీ సర్పంచ్ దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి, గాలివీడు మండల ఇన్‌చార్జ్ గడికోట సుదీప్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, సర్పంచ్ రామానుజులు, మాజీ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డిల సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ నాయకులు రసూల్‌ఖాన్ ఆధ్వర్యంలో చిట్లూరు గ్రామంలోని టీడీపీ నుంచి మైనార్టీ కుటుంబాలతో పాటు 20 కుటుంబాలకు పైగా వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మండలంలోని టీడీపీకి చెందిన మద్దతుదారులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నారాయణ, మాజీ ఎంపీటీసీ హరినాథరెడ్డి, నాయకు లు నరేంద్రకుమార్‌రెడ్డి, బసిరెడ్డి, ఆదిరెడ్డి, జయరామిరెడ్డి, శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, చలమారెడ్డి, నాగిరెడ్డి, విశ్వనాధరెడ్డి, నరసింహులు, శ్రీను, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీతో పేదలకు మరింత ప్రయోజనం


బాలయ్యగారిపల్లెలో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న చింతల శివానందరెడ్డి, ఎంపీపీ శ్రీదేవి,

కలకడ : వైఎస్‌ఆర్‌సీపీ మ్యానిఫెస్టో ద్వారా పేదప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోదరుడు, వాల్మీకిపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ ఆర్పింటదిన్నె, ఝురిగడ్డపల్లె, నాయునివారిపల్లె, కేవీ రెడ్డిపల్లె, వడ్డిపల్లె, బాలయ్యగారిపల్లె, దళితవాడ, తదితర గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారంలో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్రమణారెడ్డి, ఆర్‌వీ ప్రకాష్‌రెడ్డి, తిప్పారెడ్డి, వెంకట్రమణారెడ్డి, కొండారెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్ర, బయ్యారెడ్డి, కెఎస్ మస్తాన్, జిలానీ, కరీముల్లా, సుల్తానీబాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను ఆశీర్వదించండి


ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి.శ్రీనాథరెడ్డి

పీలేరు : అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీలో ప్రచారం నిర్వహించారు.

గెలవలేకనే టీడీపీ డ్రామాలు...
రాజంపేట పార్లమెంట్‌లో బీజేపీ, పీలేరు నియోజకవర్గంలో టీడీపీ గెలవలేకనే డ్రామాలకు తెరతీశారని సుధీర్‌రెడ్డి, జి.వి.శ్రీనాథరెడ్డి అన్నారు. శనివారం వాల్మీకిపురం మండలం విఠలం వద్ద టీడీపీ ప్రచార వాహనం రోడ్డుపైన కాలిపోవడంతో దానికి గల కారణాలు తెలుసుకోకుండా వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడం ఏంటని ప్రశ్నించారు. నాయకులు ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎస్.వి.చలపతి, చంద్రమౌళీశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, "మణారెడ్డి, దేవేంద్ర, బాలాజి, శ్రీనివాసులు, శ్యాంరెడ్డి, నారే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.